# పారిస్ కమ్యూన్

## [ 'సామాజిక విప్లవ ఉషోదయం' ]



సిటీ హాలు వైపు కార్మికుల ప్రదర్శన



1871 మార్చి 18న ప్రజా ప్రతిఘటన



కమ్యూన్ ఏర్పడిందని ప్రకటన



కమ్యూన్ సమావేశం

**ఆధార రచనలు:**

**1. "పారిస్ కమ్యూన్ గురించి" మార్క్స్, ఎంగెల్సులు**

(రష్యా వారి తెలుగు సంకలనం )

**అనువాదం:**

**నిడమర్తి ఉమా రాజేశ్వర రావు**

**2. ఇంటర్నెట్ లో సమాచారం కొంత**

(ముఖ్యం గా **www.marxists. org** వెబ్ సైట్ నించి)

పరిచయం:

**రంగనాయకమ్మ**

పారిస్ కమ్యూన్
['సామాజిక విప్లవ ఉషోదయం']

పేజీలు : 160
[రాయల్ సైజులో]

ధర : 50 రూ.లు

మొదటి ముద్రణ:
2019 ఫిబ్రవరి

కంపోజింగ్ & పేజ్ మేకప్:
**టి. లలిత**
**ఎం. శారద**

ముఖ చిత్రం:
నెట్ నించి

ముద్రణ:
**చరితా ఇంప్రెషన్స్**
1-19-1126/బి,
ఆజామాబాదు ఇండస్ట్రియల్ ఏరియా,
హైదరాబాదు - 500 020
(ఫోన్: 040-27678411)

ప్రతులకు:
**అరుణా పబ్లిషింగ్ హౌస్**
ఏలూరు రోడ్డు, విజయవాడ - 520 002.
(ఫోన్: 9440630378)

రంగనాయకమ్మ అడ్రసు:
76, లేక్-సైడ్ కాలనీ
(దుర్గం చెరువు దగ్గర)
జూబ్లీ హిల్స్ పోస్టు
హైదరాబాదు - 500 033

# 1. 'పారిస్ కమ్యూన్' చరిత్ర! క్లుప్తంగా

**'పారిస్'** అనేది, ఐరోపా ఖండంలో వున్న 'ఫ్రాన్సు' దేశంలో ఒక నగరం. ఫ్రాన్సు దేశానికి 'పారిస్' నగరమే, రాజధాని!

ఆ పారిస్ నగరంలో, 1871 మార్చిలో, లక్షోప లక్షల కార్మిక జనం, స్వతంత్ర రాజ్యపాలన ప్రారంభిం చేశారు! ఆ కార్మిక రాజ్యపాలన, 72 రోజుల పాటు మాత్రమే సాగింది!

ఆ 72 రోజుల పాలనలో, ఎటు వంటి విప్లవకరమైన మార్పులు జరి గాయో; ఆ తర్వాత రోజుల్లో, ఆ కార్మిక పాలన ఎలా అంతరించి పోయిందో; ఆ చరిత్ర అంతా తర్వాత చూస్తాం.

కార్మిక పాలన, అసలు ఎలా ప్రారంభమైంది? కార్మిక స్త్రీ-పురుష లందరికీ, ఆ విప్లవ సాహసాలు ఎలా సాగాయి? - ఈ విషయాలన్నీ చూడ డానికన్నా ముందు, ఫ్రాన్సు దేశపు గత చరిత్రని అతి క్లుప్తంగా అయినా తెలుసుకోవాలి.

* * *

**"కార్మిక** జనం" అంటున్నామంటే, మనం, 'శత్రు వర్గాలలో కార్మికులు ఒక వర్గం' అనే దృష్టితో మాట్లాడు తున్నామని అర్థం. ఈ శత్రు వర్గ భేదాల దృష్టి, కార్మిక జనాలకు, మార్క్సు 1847 లోనే వివరించిన "శ్రమ దోపిడీ" అనే విషయాలతో ప్రారంభం అయినదే.

**మార్క్సు** అన్నప్పుడల్లా, **ఎంగెల్సు**ని కూడా కలుపుకుంటూ వుండాలి. మానవ సమాజంలో, "శ్రమ దోపిడీ" అనే విషయం, బానిస యజమానుల కాలం నించీ, వేలాది సంవత్సరాల క్రితమే, ప్రారంభమైపోయింది. దానిని బట్టబయలు చేసి చెప్పినవారు మార్క్సు-ఎంగెల్సులు ఇద్దరూ కూడా!

"శ్రమ దోపిడీ" అంటే, ఏమిటి? సమాజంలో వున్న మొత్తం జనంలో, ఒక చిన్న భాగం జనం, ఏ శ్రమలూ చెయ్యడం లేదు; మిగిలిన అత్యధిక జనం మాత్రమే సమాజానికి అవసర మైన అన్ని రకాల శ్రమలూ చేస్తు న్నారు. ఈ శ్రమలు చేసే జనాల వల్లనే, శ్రమలు చెయ్యని జనం జీవి స్తున్నారు, 'శ్రమ దోపిడీ' అంటే ఇదే.

సమాజంలో, కొంత జనం, ఏ శ్రమలూ చెయ్యకుండా, ఇతరుల శ్రమల ద్వారానే జీవిస్తున్నారనే సమస్య వుంటే, దానికి పరిష్కారం ఎలా వుంటుంది? - ఆ శ్రమ దోపిడీ జరగకపోవడమే పరిష్కారం

అవుతుంది కదా? అంటే, శ్రమలు చెయ్యకుండా జీవించే దోపిడీ వర్గ జనం కూడా, శ్రమలు చెయ్యవలిసి వుంటుంది కదా?

ఈ విషయాలన్నిటినీ మార్క్స్-ఎంగెల్సులు, మొదట 'సిద్ధాంతం' ద్వారా చెప్పారు. తర్వాత, ప్రపంచ దేశాలలో వున్న కార్మిక ప్రజలందరికీ అసలు విషయాన్ని వివరించి, శ్రమ దోపిడీ నించి బైట పడే మార్గాల బోధన కోసం, **"అంతర్జాతీయ కార్మిక సంస్త"** అనే పేరుతో, లండన్‌లో ఒక సంఘాన్ని కూడా ప్రారంభించారు (1864 లో). ఆ సంఘానికి ఇంగ్లీషు పేరు, ''ఇంటర్నేషనల్ వర్కింగ్ మెన్స్ అసోసియేషన్.' ఈ సంఘాన్ని ''ఇంటర్నేషనల్' అని, చిన్న పేరు తోనే ప్రస్తావిస్తారు.

''పారిస్ కమ్యూన్'' విషయంలో, 'ఇంటర్నేషనల్' పాత్ర కూడా ఉంటుంది.

మార్క్స్ ఎంగెల్సులు, కార్మిక వర్గ ప్రజల కోసం, ''కాపిటల్'' పుస్తకం (1867) ద్వారా, 'శ్రమ దోపిడీ లేని' సమాజాన్ని నిర్మించుకోవాలని చెప్పారు కదా? - ఆ బోధనల వల్ల, ప్రపంచ దేశాలలో ఎక్కడైనా, విప్లవ కరమైన ప్రయత్నాలూ, తీవ్రమైన మార్పులూ, జరిగాయా?

కొన్ని దేశాల్లో, విప్లవ ప్రయత్నాలైతే జరిగాయి. కానీ, 'తీవ్రమైన మార్పులేవీ' జరగలేదు.

'శ్రమ దోపిడీ' నించి కార్మిక వర్గం, విముక్తి చెంది, మొత్తం 'మానవ సమాజం' అంతా సమానత్వ విప్లవ సమాజంగా మారాలనీ; దాని కోసం కమ్యూనిస్టు పార్టీలు, కార్మిక జనాల్ని, అమాయకత్వం నించి మేల్కొల్పాలనీ; మార్క్సిజం బోధించింది కదా? - ఆ లక్ష్యం కోసం, ప్రపంచ దేశాల్లో, కమ్యూనిస్టు పార్టీలు ఏర్పడ్డాయా? ఆ పార్టీలు, 'శ్రమ దోపిడీ నించి విముక్తి చెందే మార్గాన్ని' కార్మిక జనాలకు బోధించాయా? బోధిస్తున్నాయా? - ఈ ప్రశ్నలన్నీ తప్పక రావలిసినవే.

'శ్రమ దోపిడీ'ని వ్యతిరేకిస్తూ మొట్ట మొదట జరిగిన కార్మిక వర్గ విప్లవం, ఈ **'పారిస్ కమ్యూన్'** ద్వారా జరిగినదే! ఇది 1871లో.

దీని తర్వాత, 1917 లో రష్యా లోనూ; 1945 లో వియత్నాం లోనూ; 1949 లో చైనా లోనూ; ఈ రకంగా, కార్మిక విప్లవాలు జరగడమూ, అవి క్రమ క్రమంగా అంతరించడమూ; ఈ దృశ్యాలన్నిటినీ మానవ చరిత్ర చూసే వుంది.

మొట్ట మొదట జరిగిన కార్మిక వర్గ విప్లవం, 1871లో ఫ్రాన్సు దేశంలో జరిగిన 'పారిస్ కమ్యూనే.' ఆ కమ్యూన్‌లో, మనోహరమైన

# 5. ఫ్రాన్స్‌లో, 'సెడాన్' లొంగుబాటు తర్వాత

**సెడాన్** లొంగిపోయిన వార్త, రాజధాని అయిన పారిస్‌కి చేరింది. వెంటనే, నెపోలియన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వున్న కొందరు బూర్జువాలు, 'రాచరిక ప్రభుత్వమే వొద్దని' తీవ్ర నిరసనలు ప్రారంభించారు.

ఫ్రాన్స్ సైన్యంలో అనేక వేల మంది చచ్చిపోయి నందుకూ, అనేక వందల మంది జర్మనీకి బందీలై పోయి నందుకూ, ఫ్రాన్స్ కార్మికుల్లో కూడా గతంలో కన్నా తీవ్ర వ్యతిరేకతలు తలెత్తాయి. మొత్తం జనంలో, 'ఎన్నికల' ద్వారా ఏర్పడే 'రిపబ్లిక్ ప్రభుత్వమే' కావాలనే డిమాండ్లు ఎక్కువయ్యాయి.

అసలు, ఫ్రాన్సు ప్రభుత్వాల్లో, 'రిపబ్లిక్కులు ఏర్పడడం' అనేది, గత సంవత్సరాల్లో కూడా రెండు సార్లు జరిగాయి, అయినా, అవి మళ్ళీ అంతరించి పోవడమూ, అవి మళ్ళీ పాత రాచరికాలుగానే తయారవుతూ వుండడమూ, జరుగుతూ వచ్చాయి.

**ఫ్రాన్సులో, మొదటి రిపబ్లిక్:**

1792కీ, 1804కీ, మధ్య ఉండిన ప్రభుత్వాన్ని **'మొదటి రిపబ్లిక్'** అంటారు. అయినా అది, నాగరీకమైన రిపబ్లిక్ కాదు. చక్రవర్తిగారి భక్తి బృందం పాలించే రిపబ్లిక్ మాత్రమే అది. కొంత కాలానికి దానికి 'రిపబ్లిక్' పేరే పోయింది.

**ఫ్రాన్సులో, రెండవ రిపబ్లిక్:**

1848 నించీ, 1851 వరకూ, లూయీ నెపోలియన్ బోనపార్ట్ అనేవాడు, ప్రెసిడెంట్‌గా ఉన్న రిపబ్లిక్ పాలన అది. కానీ, ఆ ప్రెసిడెంట్ కొంత కాలానికి, తనని తను చక్రవర్తిగా ప్రకటించుకున్నాడు. అంటే, మొత్తం రాజ్యంలో ఒక వ్యక్తి అలా చేయగలిగాడంటే, దానికి అనేక మంది సమర్ధకులు వుంటేనే, అది అలా జరుగుతుంది. వ్యతిరేకులు అతి తక్కువగా వున్నారని అర్థం. ఈ 'చక్రవర్తిత్వం'తో, రెండో రిపబ్లిక్ కూడా ముగిసింది. పాలనా రూపాలకు, ఈ 'రిపబ్లిక్' అనే మాటలేగాక, 'మొదటి సామ్రాజ్యం' అనే, 'రెండో సామ్రాజ్యం' అనే, మాటలు కూడా ఉంటాయి.

ఇప్పుడు మనం చదివే ఫ్రాన్సు ప్రభుత్వం, రెండవ సామ్రాజ్యమే. ఈ సామ్రాజ్యం, 1852కీ, 1870కీ మధ్య ఫ్రాన్సులో వున్న ప్రభుత్వమే. '3వ నెపోలియన్' అనే వాడు, 1851 డిసెంబరులో, 'రిపబ్లిక్' అనే దొంగ పేరుతో వున్న ప్రభుత్వంలో, మొదట ప్రెసిడెంట్‌గా మాత్రమే

ఎన్నికయ్యాడు. అలా అయినవాడు 1852లో, తనని తనే 'చక్రవర్తి'గా ప్రకటించుకున్నాడు. వీడు, 1870 దాకా చక్రవర్తిగానే మిడుకుతూ వున్నాడు. వీడు, 1870లో ప్రష్యాతో యుద్ధం పెట్టుకున్నాడు కదా? వీడి ఆధీనంలో వున్న సైన్యం, సెడాన్ దగ్గిర వోడిపోగానే ఈ ఫ్రాన్సు చక్రవర్తిగాణ్ణి, ప్రష్యావాళ్ళు బందీగా పట్టేసి, తమ ప్రష్యా దేశంలోనే రాజుల భవనం అయిన ''విల్‌హెల్మ్ హోయ్'' అనే పేరుగల భవనంలో పెట్టారు. అలా వుంచడాన్ని 'నిర్బంధం' అన్నారు గానీ, నిజానికి అది గొప్ప మర్యాద! రాజుగాడికి, ఓడిపోయినా, మర్యాద అంతా ఎప్పటిలాగే దొరికింది. ఆ భవనంలో, వాడికి కావలసిన విలాసాలన్నీ ఎప్పటిలాగే వుంటాయి. తిండీ, తాగుడూ, తిరుగుడూ, అన్నీ ఎప్పటిలాగే!

[ వీణ్ణి ఉరి తియ్యనందుకు నాకు చాలా విచారంగా వుంది. ఈ మాజీ చక్రవర్తి 1873లో, ఇంగ్లండులో మర్యాదగానే మరణించాడు. నా కోపం వల్ల, 'ఉరితీత' అన్నాను గానీ, అది కాదు! ఆ చక్రవర్తితో శారీరక శ్రమలు చేయించాలి. అదే, సరైన పరిష్కారం. అయినా, ఇది ఇంకా చర్చే.]

'చక్రవర్తి' అనే వాడికి, జయించినా, ఓడినా, ఒకటే నదుపాయాలు ఉంటాయి! మరి, ఒక ప్రభుత్వ పెద్దల కోసం యుద్ధాలు చేసిన సైనికుల మాటేమిటి? వాళ్ళల్లో కొందరు, కత్తిపోట్లుతో, లేదా తుపాకీ పోట్లుతో, ప్రాణాలు విడుస్తారు. ఆ ప్రభుత్వం జయించే పక్షంలో కూడా అనేక మంది సైనికులకు మరణాలు తప్పవు. ఓడిన వాళ్ళకైతే, మరణాలూ, లేదా బందీలుగా కారాగారాలూనూ!

ఫ్రాన్సు చక్రవర్తుల విలాసాలూ, చరిత్రలూ వున్నట్టే; జర్మనీ చక్రవర్తుల భోగాలూ, చరిత్రలూ కూడా, వుంటాయి.

శ్రామిక ప్రజలు కళ్ళు తెరవలేని స్థితిలో వుంటే, ఆ నాడే కాదు, ఈ నాడే కాదు, ఏ నాటికైనా, చక్రవర్తుల వంటి ప్రెసిడెంట్ల పాలనలోనే వుంటాం. [భారత దేశం ఇప్పుడు 'రిపబ్లిక్కు' పేరుతోనే వుంది కదా? అయితే యేం? మన ప్రెసిడెంటు, ఒక్కోసారి చక్రవర్తిత్వంతోనే గుర్రాల రథం మీద పార్లమెంటుకి వస్తాడు. రథం చుట్టూ ఇంకా కొన్ని గుర్రాలు కూడా ఉంటాయి. ఈ 'చక్రవర్తి' కోసం అనేక గుర్రాల్ని నెలల తరబడీ పెంచుతూనే వుండాలి. అంటే మనం, చక్రవర్తి పాలన లోనే వున్నట్టు కాదూ?]

ఫ్రాన్సుకీ,ప్రష్యాకీ,యుద్ధం జరిగే కాలంలో, ప్రష్యారాజుతోపాటు, అక్కడే 'బిస్మార్కు' అనే అధినేత కూడా కనపడ్డాడు కదా? వీడు 1862లో, ఒక

# 13.'పారిస్ కమ్యూన్' ప్రకటన మార్చి 18న కాదు!

**ఉద్యమ కారుల** 'భద్రతా దళం' తాలూకు, కేంద్ర కమిటీ, మార్చి 19 ఉదయం పారిస్ సిటీ హాలులో సమావేశమైంది. సాయంత్రానికి, భద్రతా దళాల యూనిట్ల సభ్యులు 20 వేలమంది, సిటీ హాలుకి ఎదురుగా ఉన్న మైదానంలో, అనేక డజన్ల ఫిరంగులతో విడిది చేసి, ప్రదర్శన జరిపారు.**'పారిస్ నగరం, మా రాజ్యమే. ఈ నగరం మీద అధికారం, మా భద్రతా దళానిదే'** అని ప్రకటన చేశారు. ఎర్ర జెండాను బిల్డింగు మీద ఎగరేశారు. [కార్మికులకు, ఈ 'ఎర్ర జెండా' పద్ధతి ఇప్పుడే మొదలైందో, అంతకు పూర్వమే మొదలైందో, ఆ వివరాలు ఇక్కడ లేవు.]

బ్లాంకీ వాదుల్లో కొందరు, ఆ ప్రదర్శనలో ఒక ప్రకటన చేశారు. 'మనం వెంటనే త్యేర్ ప్రభుత్వాన్ని తరిమికొట్టడానికి వెర్సేల్స్ పైకి వెళ్ళాలి. మన ప్రభుత్వమే ఫ్రాన్సు దేశం అంతటి మీదా ఏర్పడాలి' అంటూ. అంటే, త్యేర్ ప్రభుత్వం మీద యుద్ధానికి వెళ్ళాలని ఆ ప్రకటన.[దీన్ని తర్వాత కాలంలో, మార్క్స్, ఎంగెల్స్‌లు పూర్తిగా సమర్ధించారు. త్యేర్ ప్రభుత్వాన్ని కూలదోయడం జరిగివుండవలిసిందే- అన్నారు.]

కానీ, భద్రతా దళం సభ్యులందరూ ఒకే అవగాహనతో లేరు.[ఏ సంఘం లోనూ ప్రారంభంలో, సభ్యులందరూ ఒకే అవగాహనతో ఉండరు. కానీ, మార్క్సిస్టు అవగాహన ప్రకారం కార్మిక వర్గ దృష్టితో ఉన్నట్టైతే, ఒకే అవగాహన ఏర్పడడం చాలా తేలిక. కానీ, ఈ భద్రతా దళంలో, చాలా తక్కువ మందే తప్ప, సభ్యులందరూ మార్క్సిస్టు అవగాహనతో లేరు.]

భద్రతా దళంలో సభ్యుల్లో మెజార్టీ సభ్యులు, వెంటనే త్యేర్ ప్రభుత్వం మీద దాడికి అంగీకరించలేదు. **ఆ మెజార్టీ సభ్యులు ఎలా భావించారంటే:** 'మొదట మనం, పారిస్ నగరం మీద చట్టబద్ధమైన అధికారం మనదే అయ్యే విధంగా మనం రుజువు చేసుకోవాలి. ఈ నగరాన్ని, మన రాజ్యంగా ఏర్పరచు కోవాలి. ఆ తర్వాతే, మనకు వ్యతిరేకులైన వాళ్ళ మీద పోరాటం

చేద్దాం' అని భావించారు.[ఎప్పుడైనా, మెజార్టీ సభ్యుల అవగాహన ప్రకారం నడవవలిసిందే కదా? ఆ అవగాహన మరీ తప్పు-అని గ్రహించి, దాన్ని భరించలేనివాళ్ళు, ఆ సంఘం నించి విడిపోవాలి. అంత వ్యతిరేకత లేనప్పుడు, మైనార్టీ కూడా మెజార్టీ ప్రకారమే నడవాలి.] *

# 14. ఉద్యమకారులు చేసిన పొరపాట్లు మొదలు!

**పారిస్** నగరం మీద అధికారం, ఉద్యమ కారుల భద్రతా దళానిదే - అని రుజువు కావాలంటే, ఏం జరగాలి?- ఎన్నికలు జరగాలి.ఆ దళపు కేంద్రకమిటీ, ఆ మార్చి నెలలోనే 23వ తారీకున ఆ ఎన్నికలు జరగాలని ప్రకటించింది. ['పారిస్ కమ్యూన్' అనే పేరు, ఆ ఎన్నికలు జరిగితేగానీ ఏర్పడదని ఆ సభ్యులు భావించారు.]

తమాషా ఏమిటంటే, ఉద్యమకారుల్లో మెజార్టీ సభ్యులు, ఒక అడ్డగోలు పని చేశారు. వెర్సేల్స్‌లో ఉన్న త్యేర్ ప్రభుత్వం దగ్గిరికి ఒక మేయర్ల బృందాన్ని పంపించారు. ఎందుకూ? **'పారిస్ నగరం మీద మాకే అధికారం ఇవ్వడానికి మీరు అంగీకరించండీ, అయ్యా!' అని అడగడానికి!**[అలా అడగడానికి వెళ్ళిన వాళ్ళతో త్యేర్ ఏం చెప్పాడో, ఆ వివరాలు లేవు. వాడి ప్రవర్తన ద్వారా అది తెలుస్తుంది తర్వాత.]

కార్మిక వర్గం, తన అధికారం కోసం, దోపిడీ వర్గాన్ని యాచించడమా! అలా యాచించే వాళ్ళు, దోపిడీ వర్గానికి వ్యతిరేక నిర్ణయాలు తర్వాత చేస్తారా? పారిస్‌ని తమ రాజ్యంగా ఉంచుకోవాలంటే, అంత శక్తి తమకు ఉంటే చాలు. ఏ ప్రభుత్వాన్నీ అడగవలసిం దేమీ లేదు. అది పెద్ద తప్పు! ఆ అవగాహన మెజారిటీ సభ్యులకు లేదు. ఎందుకంటే, వాళ్ళు, సరైన కార్మిక వర్గ దృష్టితో లేరు. బొత్తిగా లేరనీ కూడా కాదు. అంతా అస్పష్టం! ఇది కొంతా, అది కొంతా!

**1871 మార్చి 20:** వెర్సేల్స్‌ని రాజధానిగా చేసుకుని ప్రభుత్వం సాగిస్తూవున్న త్యేర్ ప్రభుత్వం, తన దోపిడీ వర్గ తెలివితో ఏం చేస్తోందంటే, పారిస్‌ని ఆక్రమించివున్న ఉద్యమ కారులపై దాడులు జరిపే ప్రయత్నాల్లో వుంది. ఆ ప్రభుత్వం, 1871 మార్చి

# 19. జర్మనీ నించి, ఫ్రాన్సు యుద్ధ ఖైదీల విడుదల !

**1871 ఏప్రిల్ 2:** ఫ్రాన్సు ప్రభుత్వాధికారి త్యేర్, జర్మనీ అధికారి అయిన బిస్మార్క్‌ని, ఒక కోరిక కోరాడు. జర్మనీ ఆధీనంలో వున్న ఫ్రాన్సు యుద్ధ ఖైదీల్ని వెంటనే విడుదల చేయమని! ఎందుకంటే, పారిస్ కమ్యూన్ చేతిలో వున్న సైన్యాన్ని అణచి వేయాలంటే, ఫ్రాన్సు ప్రభుత్వం దగ్గిర వున్న సైన్యం తక్కువే కాబట్టి. జర్మనీ, ఫ్రాన్సులో ప్రాంతాలైన సెడాన్‌లోనూ, మెట్జ్‌లోనూ యుద్ధాలు చేసి జయించినప్పుడు, ఫ్రాన్సు సైన్యాన్ని బందీలుగా తీసుకుపోయింది కదా? ఇప్పుడు, ఆ సైన్యం అంతా త్యేర్ రిపబ్లిక్ ప్రభుత్వానికి తప్పనిసరిగా కావాలి. దాని కోసం, 5 బిలియన్ల ఫ్రాంకుల్ని జర్మనీకి కట్టే విధంగా త్యేర్ అంగీకరించాడు.

జర్మనీ నించి, ఆ ఫ్రాన్సు యుద్ధ ఖైదీల సైన్యం, ఫ్రాన్స్‌కి తిరిగి వచ్చేసింది. అలా తిరిగి వచ్చిన సైనికులు, పారిస్ మీద ఫిరంగులతో అనుక్షణం దాడులు చేయడం ప్రారంభించారు కూడా !

ఏ సైన్యం అయితే, గతంలో, తమ దేశం మీద జర్మనీ చేసిన యుద్ధాన్ని 'అపవిత్ర దాడులు'గా ఆగ్రహంతో భావించిందో, ఆ ఫ్రాన్సు సైన్యమే ఇప్పుడు, తమ దేశం మీదే, ఆ 'అపవిత్ర దాడులు' చేస్తోంది!

* కమ్యూన్ చేసిన ఇంకొక నిర్ణయం. 'చర్చి'ని, ప్రభుత్వం నించి వేరు పరుస్తూ డిక్రీ చేయడం. మతపరమైన కార్యకలాపాల కోసం, ప్రభుత్వం ఏ ఖర్చులూ పెట్టకూడదు! చర్చి పేరుతో వున్న ఆస్తుల్ని సమాజ ఆస్తులుగా మార్చాలి.-'మతం' అనేది, వ్యక్తుల వ్యక్తిగత విషయాలుగా మాత్రమే వుండాలి - అని, ఆ నిర్ణయం.

[మతాల కోసం, ప్రభుత్వం ఏ ఖర్చులూ పెట్టకూడదు అంటే, అది కేవలం 'డబ్బు' విషయం మాత్రమే కాదు. చర్చీలూ, మతాధికారుల నివాస భవనాలూ - వంటి వాటి కోసం, వందల, వేల, ఎకరాల భూముల్ని ఉపయోగించడం కూడా మతాల ఖర్చే. ఈ ఖర్చులు అన్నీ, సమాజంలో గతం నించీ జరుగుతూ వున్నవే. ఈ రకంగా, మతాల కోసం, భూమిలో ఒక్క అంగుళం స్థలం అయినా ఖర్చు అవకూడదు. మత నమ్మకాల వాళ్ళు, వాళ్ళ ఇళ్ళల్లోనే కొంత స్థలాన్ని ఆ కార్యక్రమాల కోసం ఉపయోగించు

కోవలిసిందే. ఇంట్లో గదుల్ని దేవుళ్ళ విగ్రహాలకి అప్పగించేసి, ఆ ఇంటి మనుషులు, వాకిళ్ళల్లోనో, ఇంటి కప్పుల మీదో, గడపవచ్చు. అది వాళ్ళ ఇష్టం. దేవుళ్ళ విగ్రహాల్ని మంచాల మీద వుండే మెత్తని పరుపుల మీద పడుకోబెట్టి, ఆ ఇంటి మనుషులు, ఆ మంచాల అడుగున పడుకోవచ్చు. కొన్ని మతాల్లో, 'పాముల్ని' కూడా దేవుళ్ళుగా నమ్ముతారు కాబట్టి, పాముల విగ్రహాల్ని గానీ, పాముల్నే గానీ, మంచాల మీద పడుకోబెట్టి, ఆ మనుషులు, ఆ ఇళ్ళల్లోనే ఇరుకు స్థలాల్లో ఇరుక్కోవచ్చు. పారిస్ కమ్యూన్ వాళ్ళు, 'మతాలకు భూముల్ని ఇవ్వకూడదు' అనే డిక్రీ ఇక్కడ లేదు గానీ, అది వేరే చోట వుంది.'ఆస్తులు ఇవ్వకూడదు' అన్నారు కాబట్టి, దాన్ని మనం ఇంకా వివరంగా అర్థం చేసుకుంటూ వుండాలి.]

**1871 ఏప్రిల్ 2** : కమ్యూన్,ఈ తారీకున ఏం నిర్ణయం చేసిందో, దాన్ని గురించి, **ఏంగెల్సు క్లుప్తంగా ఇలా చెప్పాడు:**

**ఎంగెల్స్** : "చర్చిని, రాజ్యం నుంచి విడదీస్తూ, మత కార్యాల కోసం ప్రభుత్వపు చెల్లింపులన్నింటినీ రద్దు చేస్తూనూ; అంతే కాకుండా, యావత్తు చర్చి ఆస్తినీ 'జాతీయ ఆస్తి'గా మారుస్తూనూ, కమ్యూన్, శాసనాల్ని జారీ చేసింది.

* కమ్యూన్, రౌలట్ వంటి జూదపు ఆటలన్నిటినీ కూడా నిషేధించింది.

* ఏప్రిల్ 2నే, కమ్యూన్ సైనిక దళాలు, 5 బెటాలియన్లుగా 27వేల మంది, ఉదయాన్నే, సియాన్ నదిని దాటి, త్యేర్ సైన్యం వేపు ఉపక్రమించాయి.అయితే, కమ్యూన్ సైన్యానికి తగిన ఏర్పాట్లేవీ లేవు. ఈ కమ్యూన్ సైన్యం, త్యేర్ సైన్యం వేపు ఎటువంటి నమ్మకంతో బైల్దేరిందంటే, మార్చిలో, మాన్ మార్టర్ కొండల మీద, త్యేర్ సైనికులు, కార్మిక ప్రజల్ని చంపడానికి ఇష్టపడలేదు కదా? పైగా, త్యేర్ సైనికులు, త్యేర్ ఆఫీసర్లనే కాల్చారు కదా? అలాగే ఇప్పుడు కూడా, త్యేర్ సైనికులు, కమ్యూన్ సైనికులకు ఏ హానీ చేయరనీ, వాళ్ళు కూడా కమ్యూన్ సైన్యంలోకే కలిసి పోయినా కలిసి పోతారేమోననీ, అటువంటి అమాయకపు అవగాహన తోనే వెళ్ళారు. కమ్యూన్ కార్యవర్గం నాయకులు, అటువంటి అవగాహన తోనే సైన్యాన్ని 'దాడి' పేరుతో పంపారు. అలా వెళ్ళిన కమ్యూన్ సైన్యం, త్యేర్ సైన్యం మీద ఏ అఘాయిత్యాలూ చెయ్యలేదు. త్యేర్ సైన్యంతో సామరస్యం కోసమే చూస్తూ నిలబడింది.

కానీ, త్యేర్ సైన్యం,కమ్యూన్ సైన్యం మీద, శత్రువుల మీద చేసే

# 28. 'హామీ బందీలు' పోతే పోతారు!

**1871 ఏప్రిల్ 12:** పారిస్ కమ్యూన్, త్యేర్ ప్రభుత్వానికి, అంతకు ముందు పంపిన వార్తే తమ పత్రికల ద్వారా మళ్ళీ పంపింది. 'జైల్లో వున్న బ్లాంకీని త్యేర్ ప్రభుత్వం విడిచిపెడితే, మేము హామీ బందీల్ని వెంటనే విడిచి పెడతాము' అని.

కమ్యూన్ ఆధీనంలో వున్న **హామీ బందీలు ఎవరెవరంటే:** మత గురువుల్లో పెద్ద అధికారి అయిన పారిస్ ఆర్చిబిషప్పూ, ఇంకా కొందరు మత గురువులూనూ. కమ్యూన్ చేసిన ఈ ప్రతిపాదనని త్యేర్ ప్రభుత్వం మళ్ళీ తిరస్కరించింది.[త్యేర్ ప్రభుత్వానికి, తమ మత గురువుల గురించి ఎంత నిర్లక్ష్యం అంటే, వాళ్ళు పోతే పోతారు అని! మత గురువులు ఎక్కడికక్కడే గుంపులు గుంపులుగా వుంటూనే వుంటారు. వాళ్ళల్లో కొందరు పోతే ఏమిటి? బ్లాంకీని వదిలితే, కమ్యూన్ వాళ్ళు ఇంకెంత రెచ్చిపోతారో-అని. ఈ 'హామీ బందీల్ని పెట్టే' విషయం గురించి మార్క్స్ మాటలు వేరే చోట తెలుస్తాయి.]

*

---

# 29. అప్పుల చెల్లింపులకు గడువుల పెంపులు

**1871 ఏప్రిల్ 12,16:** ఒక వ్యక్తి, ఇంకో వ్యక్తి నించి కొంత డబ్బు అప్పుగా తీసుకున్నప్పుడు, ఆ అప్పుని ఫలానా కొంత కాలానికి చెల్లిస్తాననే హామీతో ఆ వ్యక్తి, ఒక పత్రం రాసి ఇస్తాడు. అది, 'ప్రామిసరీ నోటు'. కానీ, ఆ చెల్లింపులు జరగకపోతే, ఆ అప్పుల్ని, తీర్చని వాళ్ళ మీద, కోర్టు విచారణలు జరుగుతాయి. ఆ విచారణలు, 'ప్రొసిక్యూషన్లు'. పారిస్‌లో, అటువంటి అప్పులు తీసుకుని, చెల్లించలేక పోయిన వాళ్ళు, ప్రధానంగా చిన్న చిన్న పరిశ్రమదారులూ, చేతివృత్తుల వ్యాపారులూ, పెటీ బూర్జువాలూ, నిరుద్యోగ కార్మికులూ - వంటి వాళ్ళే. యుద్ధాల కాలంలో, పెటీ బూర్జువాలు కూడా కొన్ని రకాల ఇబ్బందుల్లోనే వుంటారు.

కమ్యూన్, ఈ అప్పు పత్రాల మీద జరిగే కోర్టు విచారణల గురించి కూడా

ఒక నిర్ణయం చేసింది. మొదట, ఆ విచారణలన్నిటినీ ఆపుచేయాలని ఒక ఉత్తర్వు. తర్వాత, ఆ అప్పుల్ని చెల్లించే గడువుల్ని పెంచింది. అప్పులు ఇచ్చిన వాళ్ళు, ఆ అప్పుల్ని తిరిగి తీసుకోవడానికి, ఇంకా రెండేళ్ళ వరకూ ఆగాలని, ఆ నిర్ణయం.

అప్పులు తీసుకున్న వాళ్ళు, వాటిని ఎగ్గొట్టవచ్చని కాదు. తిరిగి వెనక్కి ఇచ్చివెయ్యవలిసిందే. కాకపోతే, అప్పటి కరువు పరిస్థితుల్ని బట్టీ, నిరుద్యోగాల్ని బట్టీ, అప్పులు ఇచ్చివున్నవారు, కొంత కాలం సహనం వహించాలి, తప్పదు. ప్రస్తుతం ఆగివున్న చెల్లింపులు, రాబోయే జూలై 15 నించీ, తిరిగి ప్రారంభం అవ్వాలి. ఆ అప్పుల చెల్లింపుల్లో 'వడ్డీల' ప్రసక్తి పూర్తిగా రద్దు! వడ్డీలు, ఉండనక్కర లేదు. తీసుకున్న మొత్తాలనే తిరిగి ఇస్తే చాలు. అప్పు తీసుకున్న మొత్తం, ఎంత చిన్నదైనా, పెద్దదైనా, దాన్ని 8 భాగాలుగా, 3 నెలలకు ఒక భాగం చొప్పున చెల్లించాలి. మొదటి భాగం చెల్లింపు 1871 జూలై 15న జరిగితే, 3 నెలలు తర్వాత, 2వ భాగం చెల్లింపు. ఎవరైనా 8 ఫ్రాంకుల్ని అప్పు తీసుకుని వుంటే,మొదట ఒక ఫ్రాంకుని చెల్లించి, 3 నెలల తర్వాత 2వ ఫ్రాంకుని చెల్లించాలి, వడ్డీలు లేకుండా! ఇది, అప్పులు తీసుకున్న వాళ్ళందరికీ ఆనందం కలిగిస్తుంది. ఒకవేళ, అప్పుని త్వర త్వరగానే చెల్లించగల పరిస్థితి వుంటే, అలాగే చెల్లించవచ్చు. అప్పుని చెల్లించే డబ్బు వున్నా, దాన్ని చెల్లించకుండా, దాన్ని వడ్డీలకు కొన్నాళ్ళు తిప్పుకోవాలనుకోవడానికి అవకాశం వుండదు. 'వడ్డీల పద్ధతే' రద్దు కాబట్టి. ఈ చెల్లింపుల శాసనంలో, కమ్యూన్ చేసిన మార్పు, అప్పులు తీసుకున్న వాళ్ళకి ఆనందమే గానీ, అప్పులు ఇచ్చిన వాళ్ళకి కోపాలు కలిగిస్తుంది. అయినా, వాళ్ళు సహనం వహించాలని ప్రచారం జరుగుతుంది.

అయితే, అప్పులు తీసుకున్నవాళ్ళు, ఆ గడువు కాలం తర్వాత కూడా అప్పులు తీర్చకపోతే, దానికి, నిజమైన కారణం లేకపోతే, అప్పుడు ఆ అప్పులు తీసుకున్నవాళ్ళ మీద, కోర్టు విచారణలు జరపవచ్చు. ఆ విచారణలు, సరైన ఆధారాలతో న్యాయంగానే జరగాలి!

పారిస్ కమ్యూన్, ఇంటి అద్దెలకూ, అప్పుల చెల్లింపులకూ, ఈ కొత్త శాసనాలు చేయకముందు, 'డు ఫార్ చట్టాలు' వుండేవి. [కమ్యూన్ కన్నా ముందు వున్న ప్రభుత్వంలో, 'డు ఫార్' అనేవాడు, న్యాయశాఖా మంత్రిగా వుండేవాడు. వాడి ద్వారా జరిగిన డబ్బు

# 48. కమ్యూన్ చేపట్టిన విప్లవ చర్యలు!

[ఈ చర్యల్ని చెప్పడంలో, ఏ చర్య, ఏ తారీకున జరిగిందో, ఆ తారీకు ప్రసక్తి వుండదు. ఏది జరిగినా, అది, కమ్యూను నిలిచిన ఆ 72 రోజుల్లో జరిగినదే - అని భావించాలి.]

* మొదట, ఎన్నికల పద్ధతిలో, ఓటింగు హక్కు ద్వారా, కమ్యూను ఏర్పడి, అది కొత్త ప్రభుత్వ సంస్థ అయింది. ప్రభుత్వపు ప్రతినిధుల్లో ఎవరైనా, తన నియోజక వర్గంలో, మెజారిటీ ప్రజల విశ్వాసం కోల్పోతే, ఆ ప్రతినిధి, తన పాలనని కోల్పోయే విధంగా కమ్యూన్ కొత్త శాసనం చేసింది.

* కమ్యూన్ కౌన్సిల్, కొత్త శాసనాలు చేస్తుంది. ఆ శాసనాల్ని అమలు చేయడానికి 10 కమిషన్లు ఏర్పడ్డాయి. ఆర్థిక, ఆహార, పౌరరక్షణ, రైతాంగ, వగైరా సమస్యల్ని, ఆ సంస్థలు పరిశీలిస్తాయి. ప్రతీ సంస్థా, తన నివేదికని కమ్యూన్ కమిటీకి పంపుతుంది.

* కమ్యూన్, మొట్టమొదట, పాత సైన్యాన్ని బర్తరఫ్ చేసి, ఆ స్థానంలో, కమ్యూన్ సభ్యులతో జాతీయ రక్షణ దళాన్ని ఏర్పాటు చేసింది.

* 'రాజ్యం' నించి, 'చర్చి'ని (మత సంస్థల్ని) వేరు చేశారు. ఆ మత సంస్థలకు ప్రభుత్వమే డబ్బు అందించడాన్ని కూడా రద్దు చేశారు.

* జననాలకూ, వివాహాలకూ, మరణాలకూ సంబంధించిన రిజిస్ట్రేషన్ బాధ్యతల్ని, మత సంస్థలు నిర్వహించడాన్ని రద్దుచేసి, ఆ బాధ్యతల్ని ప్రభుత్వ సంస్థలే నిర్వహించే విధంగా కమ్యూన్ మార్చింది.

* పాఠశాలల్లో మత బోధనలన్నీ రద్దు!

* కమ్యూను, శ్రామిక ప్రజల సామూహిక కార్యక్రమాల ద్వారానూ, కార్మిక సంఘాల ద్వారానూ, తన రోజువారీ బాధ్యతల్ని నిర్వహిస్తుంది.

* మహిళా కార్మికుల అండదండలన్నీ, కమ్యూను కార్యక్రమాలకు వున్నాయి. **లూయిస్ మైకేల్** అనే ఉపాధ్యాయుని నాయకత్వాన, ఒక మహిళా సైనిక దళం' కూడా ఏర్పడింది.

* కమ్యూను ఏర్పడిన నాటి నించీ, వర్సేల్స్ ప్రభుత్వంతో పోరాడవలసి రావడం వల్ల, అప్పటికే ఏర్పడిన విప్లవ కార్యక్రమాల్ని మరింతగా అభివృద్ధి చేయలేకపోయినా; కమ్యూన్, నూతనమైన ఏర్పాట్లు చేస్తూనే ఉంది.

* పారిస్‌లోనే తమ వ్యాపార సంస్థల్ని వదిలి వేసి పెట్టుబడిదారులు, ఇతర రాష్ట్రాలకు పోయిన తర్వాత, ఆ సంస్థల నిర్వహణలు కార్మికుల బాధ్యతలే అయినాయి. అప్పుడు, వారు, **ఉత్పత్తిదారులే. 'కార్మికులు'** కారు.

* నిరుద్యోగులకు ఉద్యోగాలు ఏర్పరచడం, కమ్యూన్‌కి ముఖ్య బాధ్యత అయింది.

* ఉత్పత్తి సంస్థలు, యజమానుల చేతుల్లోనే వున్నట్టయితే, వాటిలో, కమ్యూను, మొదట 'జీతాల నియమాలు' ఏర్పరిచింది.

* యజమానులు, కార్మికుల మీద, ఏవేవో సాకులతో 'జరిమానాలు' విధించే పద్ధతి రద్దు!

* తాకట్లు పెట్టిన వస్తువుల్లో కొన్నిటిని ఉచితంగానే వెనక్కి తీసుకోవడమూ, కొన్నిటికి కొంత డబ్బు మాత్రమే చెల్లించడమూనూ.

* ఇళ్ళ అద్దెల చెల్లింపులకు గడువుల పెంపకం.

* మురికి కూపాలలో నివసించే కార్మికులకు, ధనవంతుల భవనాలలో కొన్ని కొన్ని భాగాలు ఇవ్వవలిసిన ఏర్పాట్లు! ఆ భవనాల్ని కట్టడానికి అయిన డబ్బూ, వాటిని కట్టిన శ్రమలూ, అన్నీ కార్మికులవే కాబట్టి.

* సమాజంలో, పిల్లలందరికీ విద్య, ఉచితంగానూ, నిర్బంధంగానూ, వుండాలి.

* భవనాల్ని వదిలేసి పారిపోయిన వాళ్ళ ఇళ్ళల్లో, కొత్త పాఠశాలల ఏర్పాట్లు!

* మహిళా కార్మికులు, పని స్థలాల్లో వున్నప్పుడు, వారి శిశువుల కోసం, పని స్థలాల పక్కనే ఏర్పాట్లు!

* పారిస్ చుట్టూ శత్రు సైన్యాలే! రెండు వేపుల వెర్సేల్స్ సైన్యాలూ, ఇంకో రెండు వేపుల జర్మనీ సైన్యాలూ! పారిస్‌కి, ఇతర రాష్ట్రాలతో సంబంధాలే తెగిపోయి వున్నాయి. కమ్యూను, గ్రామాల రైతులతో సంబంధాలు నడపడానికి, సాధ్యమైన ప్రయత్నాల్ని కొన్నిటిని మాత్రమే చేయగలిగేది.

* కమ్యూను, తన రహస్య పత్రికల ద్వారా, ఇతర రాష్ట్రాల్ని తమతో ఏకీభవించమని, వాటిని అభ్యర్థించింది.

* కమ్యూన్, తమ 'కేంద్ర కార్యవర్గ సభ్యులు' సంతకాలు చేసిన పత్రాన్ని అచ్చువేయించి, వాటిని బెలూన్‌ల ద్వారా గ్రామాలకు పంపించింది. ఆ కమ్యూన్ పత్రంలో : **"పారిస్ కమ్యూన్ కోరేది, రైతులకు భూమీ, కార్మికులకు పనిముట్లూ! అందరికీ పనీ!"** - సమాజంలో వున్న స్త్రీ పురుషులందరూ శ్రమలు చేయాలి - అని! ఆ పత్రాల్ని పంపడం తప్ప, కమ్యూను, ఇతర మార్గాల్లో రైతులతో ఎక్కువ సంబంధాలు పెట్టుకోలేకపోయింది, పారిస్ చుట్టూ శత్రు సైన్యాలు

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Paris+Commune**

* * *